


## ౧.ధర్మనిర్ణయం – పాఠ్య ప్రణాళిక



N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

పాఠంపేరు: ధర్మనిర్ణయం (చారిత్రక కథ)

తరగతి: 6 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాల సంఖ్య: 15

***సాధించాల్సిన సామార్థ్యాలు:-***

అ) అవగాహన – ప్రతిస్పందన

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని కథను అర్థవంతంగా చదివించి, కథను సొంతమాటల్లో చెప్పించడం.మాతృభాషలో నే ఎక్కువగా మాట్లాడించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని చారిత్రకకథను మరియూ సంభాషణను సమగ్రంగా చదివి అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం. స్థలపురాణం అంటే ఏమిటో తెలుసుకోవడం.

ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత

III.స్వీయరచన: పాఠ్యాంశాన్ని అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: ఇచ్చిన పదాలు ఆధారంగా కథను తయారుచేయగలగడం.

ఇ) భాషాంశాలు

V. పదజాలం: అర్థాలు,సొంతవాక్యాలు,పర్యాయపదాలు,వ్యతిరేఖపదాలు,ప్రకృతి-వికృతులను తెలుసుకొని రాయగల్గడం, పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం.

VI.వ్యాకరణాంశాలు: ద్విగు సమాసం, అత్వసంధి, సంయుక్త వాక్యాలు గురించి తెలుసుకోవడం.

VII.ప్రాజెక్టు పని: ప్రాజెక్టు వర్కు ద్వారా దర్శనీయ స్థలాలు గూర్చిన వివరాలు సేకరించడం.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

ధర్మం నాలుగు పాదాలమీద నడవాలంటారు. కనీసం ఈరోజుల్లో ఒక్క పాదం మీద కూడా సరిగా నడవడం లేదని వినికిడి.సాటిమనిషిని మనిషిగా చూడనిరోజులు ఇవి. ధర్మం ఎక్కడైనా కనిపిస్తుందా అని ఎలక్ట్రానిక్ మైక్రోస్కోప్ పెట్టి వెతికినా మనుషుల్లో మచ్చుకైనా కనిపించదు. ధర్మగుణం ఇటు పాలకుల్లోనూ,అటు పాలితుల్లోనూ నేడు కానరాదు. "మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు...." అని కవి చెప్పినట్లుంది నేటి పరిస్థితి. ధర్మం కోసం కన్నకొడుకుకే మరణశిక్ష విధించిన మేటిరాజు మాధవవర్మ. అలాంటి ధర్మనిరతిని కలిగిన మహారాజు గురించి తెలియజెప్పి భావి పౌరుల్లోనైనా ధర్మజ్యోతిని వెలిగించాలని రచయిత మన ద్వారా విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

ఆ) ప్రక్రియ : చారిత్రక కథ * భయానకం సుఖతరం కరుణోరసః అద్భుతాన్తే సుక్లుప్తార్థనో దాత్తాసా కథానికా" అని అగ్నిపురాణం చెప్తుంది.

కథానిక సంపూర్ణము,దోషరహితమైన సాహిత్య ప్రక్రియ. పాత్ర పోషణ, వాస్తవికత, నిర్ధకత,సమగ్రత,సంక్షిప్తత, ఏకాగ్రత దీని లక్షణం.

కథ – కథానిక ఈ రెండు ఒకటే . ఏదైనా ఒక చారిత్రక అంశాన్ని కథా రూపంలో రాస్తే అది చారిత్రక కథ అవుతుంది.

ఆ) ఆధారం : శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి 'ఆంధ్రప్రశస్తి',శ్రీకనకదుర్గ ఆలయ స్థల మాహాత్మ్యం'

ఇ) ప్రత్యేకత; ధర్మవర్తనులైన రాజులను గురించి తెలిసికొని భావి తరాలలో నాయకులగా ఎదగబోతున్న నేటి విద్యార్థులకు రక్తసంబంధాలకు అతీతంగా, ప్రజానురంజకంగా పాలన ఎలాచేయాలో తెలుసుకోవడం. నేటి పాలకుల్లో లేని ధర్మగుణాన్ని ఈ కత ద్వారా విశ్లేషించుకుంటారు. చారిత్రక కథలు,స్థల మహాత్మ్యాలు సేకరించి చదువుకొని విలువలు కలిగిన పౌరులుగా ఎదుగుతారని ఆశిద్దాం!




ఈ) సాధించే సామర్థ్యాలు: 1. పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసికొని సొంతమాటల్లో చెప్పించడం..

2. ధర్మ మార్గంలో నడుకుకునే విధానం తెలుసుకొనేలా మంచివారి కథలను చదువుకునేలా ప్రేరేపించడం.

3. మన రాష్ట్రంలోని వివిధ పుణ్యక్షేత్రాల స్థల మహాత్మ్యాలను తెలుసుకోవడం.

4. సంయుక్త వాక్యాలు,ద్విగుసమాసాలను అర్థంచేసుకునేలా బోధన చేయడం.

ఉ). పరిశీలనా గ్రంథాలు: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి 'ఆంధ్రప్రశస్తి',శ్రీకనకదుర్గ ఆలయ స్థల మాహాత్మ్యం',తెలుగు బాట-6, తెలుగునిఘంటువు, పెద్ద బాలశిక్ష.



-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | **వినడం – ఆలోచించి**<br><br>**మాట్లాడడం**<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | **1. ఉపోద్ఘాతం-పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను. కథలో ఇచ్చిన మాట కోసం జింక తనకు చావు తప్పదని తెలిసినా కూడా ఎలా మాట నిలబెట్టుకుందో! దీనినే ధర్మం అంటారు.జంతువులే ధర్మంగా జీవిస్తుంటే మనుషులమైన మనలో ఉన్న ధర్మమెంత? ధర్మాత్ముడైన ఒక రాజు కథను తెలుసుకుందాం!<br>*శీర్షికా ప్రకటనం నల్లబల్ల పైగావిస్తాను*<br>**2. బోధన,చర్చ - అవగాహన**<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*చారిత్రక కథ ప్రక్రియను పరిచయం చేస్తాను.*<br>పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br><br>**ధర్మనిర్ణయం**<br><br>**చారిత్రక కథ –ప్రక్రియ**<br>1.చెప్పదగిన అంశాన్ని క్లుప్తంగా చెప్పడం.<br>2.సూటిగా చెప్పడం.<br>3.ఏదైనా సందేశాన్ని ఇవ్వగలగడం.<br>4. అంశం వాస్తవానికి దగ్గరగా ఉండాలి.<br>5.పాత్రలు కథకు తగిన రీతిగా ఉండాలి.<br>6. భాష సరళంగా ఉండాలి.<br>7. చరిత్రకు సంబంధించిన అంశమై ఉండాలి. | 1. చిత్రాలను చూసి కథ చదవండి, మాట్లాడండి.<br><br>**ఇంటి పని .**<br>1.చారిత్రక కథ అంటే ఏమిటి?<br>2.మీకు తెలిసిన ‘ఆడినమాట తప్పని’ అంశానికి చెందిన కథను సేకరించండి.<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

## రెండవ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ పీరియడ్ | పాఠం చిత్రాల పరిశీలన – విషయాన్ని ఊహించి చెప్పడం. | **1. ఉపోద్ఘాతం**<br>**పలకరింపు:**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>**పునశ్చరణ:** ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>i) చిత్రాల గురించి మాట్లాడడం<br>పాఠం లోని చిత్రాలను పరిశీలింపజేస్తాను. విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>తరగతి కృత్యంగా ఒక్కొక్క విద్యార్థిచే మాట్లాడిస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. |    | 1. మొదటి చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?<br>2. చిత్రంలోఎవరెవరు ఏమిచేస్తున్నారు?<br>3. రెండవ చిత్రంలో ఏమి జరుగుతుంది?<br>4.మూడవ చిత్రంలో భటులు ఏమిచేస్తున్నారు?<br>5. చిత్రాలను చూసి కథను ఊహించి చెప్పండి<br><br>**ఇంటి పని .**<br>1.మీరుఇచ్చిన మాటను నిలబెటుకున్నా సందర్భాన్ని గురించి రాయండి<br>2.మీకు నచ్చిన చిత్రాన్ని గీయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## మూడవ సోపానము

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ<br>పీరియడ్ | * **పాఠ్యాంశం**<br><br>అది విజయవాడ కోట వీధి ....<br>............. ఈ లోపు సూర్యుడు<br>అస్తమించాడు.<br><br>(పేజీ నెం: 72.పేరా:1-4) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను.<br>తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం,చార్టు<br><br>1 నగర వీధిలో<br>రాజభటులుఏంచేస్తున్నారు?<br>రాజకుమారుడు విహారానికి వస్తున్నారు<br>తొలగండి తొలగండి అని అరుస్తున్నారు<br>2. రాకుమారుని గుర్రాలు ఎలాంటివి?<br>అరేబియా దేశానికి చెందిన మేలుజాతి గుర్రాలు. వేగంలో గాలితో పోటీపడతాయి.<br> | 1 నగర వీధిలో<br>రాజభటులుఏంచేస్తున్నారు?<br>రాజకుమారుడు విహారానికి వస్తున్నారు<br>తొలగండి తొలగండి అని అరుస్తున్నారు<br>2. రాకుమారుని గుర్రాలు ఎలాంటివి?<br>అరేబియా దేశానికి చెందిన మేలుజాతి గుర్రాలు. వేగంలో గాలితో పోటీపడతాయి.<br>**అర్థాలు**<br>1.అశ్వాలు = గుర్రాలు<br>2.నాగాలు = పాములు<br>సానుభూతి =జాలిపడు (సొంత వాక్యం వ్రాయండి)<br>* ఆపదలో ఉన్నవారికి సానుభూతితో సహాయం చేయాలి.<br>**ఇంటి పని:**<br>1. రాజకుమారుడు చేసిన తప్పిదం గురించి రాయండి.?<br>2. మీ ప్రాంతంలో వేగంగా వాహనాలని నడిపేవారికి ఏమి సూచనలు చేస్తావు? |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ<br>పీరియడ్ | *** పాఠ్యాంశం**<br><br>మరునాడు ఉదయం ....<br>............. మరణశిక్ష<br>విధించాడు.<br><br>(పేజీ నెం: 72 & 73 .<br>పేరా:5-10) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను.<br>తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్ధ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం,చార్టు<br><br>1 మాధవ వర్మ ఎలాంటివాడు?<br>జ)ప్రజానురంజకుడు,ధర్మబుద్ధి,<br>ఆశ్రితవత్సలుడు,<br>ఆపన్నులపాలిటీ కల్పవృక్షం.<br>2. న్యాయశాసనాలకు<br>ఏమిఉండదు?<br>జ) రాజకుమారుడని,<br>సామాన్యుడనికాని భేదం ఉండదు. | 1 మాధవ వర్మ ఎలాంటివాడు?<br>జ)ప్రజానురంజకుడు,ధర్మబుద్ధి,ఆశ్రితవత్సలుడు, ఆపన్నులపాలిటీ కల్పవృక్షం.<br>2. న్యాయశాసనాలకు ఏమిఉండదు?<br>జ) రాజకుమారుడని, సామాన్యుడనికాని భేదం ఉండదు.<br><br>**ఇంటి పని:**<br>1.వృద్ధురాలు రాజుగారికి ఏమి చెప్పింది?<br>జ) .....................<br>2. న్యాయమూర్తుల మాటల్ విన్న మాధవ వర్మ ఏమని చెప్పాడు?<br>జ) .......................<br>3. మీ రక్తసంబంధికులు ఎవరైనా తప్పుచేస్తే వారిపై మీ అభిప్రాయం ఏమిటి?<br>జ)............................. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 5 వ<br>పీరియడ్ | ఆ సాయంకాలమే ......<br>............... యువరాజుగా<br>పట్టాభిషిక్తుడయ్యాడు.<br>(పేజీ నెం:73.పేరా:11-14) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* * ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను. తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం,చార్టు<br><br>దుర్గా మాత<br><br>అర్థాలు<br>కోలాహలం = సందడి<br>అసువులు = ప్రాణాలు<br>ప్రసన్నురాలు= అనుగ్రహం కలది<br><br>సొంతవాక్య ప్రయోగం<br>ధర్మనిరతి= ధర్మమునందు ఆసక్తి<br>*శ్రీ రాముడు ధర్మనిరతి గల రాజు | 1. 'ధర్మో రక్షతి రక్షితః' అంటే ఏమిటి?<br>జ) ధర్మాన్ని రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది.<br>2. మాధవ వర్మ ఎవరి భక్తుడు?<br>జ) దుర్గామాత<br><br>**ఇంటి పని:**<br>1. దుర్గామాత కనకదుర్గ ఎలా అయింది?<br>జ)...................................<br>2. రాజుకు ఎదురైన సంఘటన రాయుము.<br>జ)...................................<br>3. ఈ కథ ద్వారా తెలుసుకొన్న నీతి ఏమిటి?<br>జ)...............................<br>ప్రాజెక్టు పని<br>మీ ప్రాంతంలోని దర్శనీయ స్థలాలను గూర్చిన వివరాలు సేకరించి రాయండి .<br>( నాల్గవ మూల్యాంకనం) |

# 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6 వ పీరియడ్ | రచయిత పరిచయం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>* బొమ్మల ఆధారంగా రచయితఎవరో గుర్తించి చెప్పమంటాను<br>**రచయిత పరిచయం-చదివించుట - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని రచయిత పరిచయాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్ధ సంగ్రహణం చేయిస్తూ రచయిత గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం,చార్టు<br><br><br>కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ | 1. విశ్వనాధ వారి రచనలు పేర్లు తెల్పండి?<br>జ).ఆంధ్రప్రశస్తి,ఆంధ్రపౌరుషం,శ్రీమద్రామాయణ కల్పవృక్షం,వేయిపడగలు,కిన్నెరసాని పాటలు మొ.వి.<br>2 .విశ్వనాధ వారి ఏ రచనకు జ్ఞానపీఠ అవార్డు వచ్చింది?<br>జ) శ్రీమద్రామాయణ కల్పవృక్షం<br>**ఇంటి పని:**<br>రచయిత వివరాలు తెల్పుతు ఒక చార్టును తయారుచేయుము. |

# 5 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**ఉక్తలేఖనం**<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br> | అశ్వం – నిశ్చేష్టితం – ఆజ్ఞ –ఆశ్రితం – వత్సలుడు – రక్షితః- దీర్ఘం-సామ్మసిల్లు మొ.వి.<br>**ఇంటి పని:**<br>* తప్పుగా రాసిన పదాలను సరిచేసి రాసి మరలా దోషాలు లేకుండా రాయుటకు సాధన చేయండి.<br>పదాలకు అర్థాలను తెలుసుకొని సొంతవాక్యాలను రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసన్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ<br>పీరియడ్ | అవగాహన –<br>ప్రతిస్పందన | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**సామర్థ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠ్యాంశ సంబధిత ప్రశ్నలను అడగడం ద్వారా పాఠం అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>3.తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>4.విద్యార్థులు చెప్పిన సమాధానాలను క్రోడీకరించడం<br>5.సంభాషణ అంటే ఏమిటో పరిచయంచేసి,సంభాషణనుచదివించి ప్రశ్నలకు జవాబులు రాయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**సంభాషణ**<br>కెజియా : సుప్రజా! సెలవుల్లో ఎక్కడి కెళ్ళావ్?<br>సుప్రజ : నేనా! మా కుటుంబంతో యాగంటి క్షేత్రం చూడటానికి వెళ్ళాను.<br>కెజియా : ఓహో! అలాగా ఆ పుణ్యక్షేత్రం ప్రత్యేకత ఏమిటో!<br>సుప్రజ : ఒకటేమిటి? అనేక ప్రత్యేకతల నిలయమది.<br>కెజియా : నిజమా! అవేమిటో చెప్పు.<br>సుప్రజ : 'యాగంటి' కర్నూలు జిల్లా నల్లమల కొండల్లో ఉంది. అత్యంత రమణీయ ప్రదేశం. సాధారణంగా శివాలయాల్లో శివుడు లింగరూపంలో ఉంటాడు. కానీ ఇక్కడ పార్వతీ పరమేశ్వరులు విగ్రహరూపంలో దర్శనం ఇస్తారు.<br>కెజియా : అలాగా!<br>సుప్రజ : ఔను! ఆలయం వెలుపల 'అగస్త్య పుష్కరిణి' అనే కొలను ఉంది. అందులో నీళ్ళు ఎంతో స్వచ్ఛంగా ఉన్నాయి. అంతేకాదు అక్కడ ఉన్న నంది విగ్రహం రోజురోజుకూ పెరుగుతూ ఉండటం ముఖ్యమైన విశేషం. అక్కడ మూడు సహజసిద్ధంగా ఏర్పడిన గుహలున్నాయి. వీరబ్రహ్మంగారు ఆ గుహల్లోనే కూర్చుని కాలజ్ఞానం రాశారట!<br>పర్వీన్ : ఏంటి? మీరిద్దరూ మాట్లాడుకుంటూ ఉండిపోయారు. పదండి. బడికి వెళ్దాం!<br>(ముగ్గురూ నిష్క్రమిస్తారు) | 1.మాధవ వర్మలాంటి ధర్మాత్ములుఇప్పుడు మనలను పరిపాలిస్తే ఎలాఉంటుందో ఊహించి చెప్పండి.<br>2.రాజకుమారుడు చేసిన పొరపాటు ఏమిటి?<br>3.దుర్గాదేవి ఎందుకు ప్రసన్నురాలైంది?<br>**సంభాషణపై ప్రశ్నలు**<br>1.యాగంటిలోని ఉమామహేశ్వరాలయానికి మిగిలిన శివాలయాలకు తేడా ఏమిటి?<br>............................................<br>2.అగస్త్య పుష్కరిణి ప్రత్యేకత ఏమిటి ?<br>....................................<br>3.కాలజ్ఞానం ఎవరు రాశారు?<br>...............................................<br>4.సంభాషణ ఆధారంగా ఒక ప్రశ్న రాయండి?<br>..............................................<br>**ఇంటి పని:**<br>* నీవుచూసిన మీ ప్రాంతంలోని ఒక పుణ్యక్షేత్రం గురించి ని మిత్రునితో సంభాషణ రాయుము |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

7 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౨ వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br><br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలను తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం | 1.దుర్గాదేవిని కనకదుర్గగా ప్రజలెందుకు పిలుస్తున్నారు?<br>2.మాధవ వర్మ దృష్టిలో అందరూ సమానులే అని ఎలా చెప్పగలవు<br>3. పుత్రవాత్సల్యం అంటే ఏమిటి?<br><br>**ఇంటి పని:**<br>* చర్చించిన లఘుప్రశ్నలను ఇంటివద్ద నోటు పుస్తకంలో రాసి పఠనం చేయండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10వ పీరియడ్ | వ్యక్తీకరణ-సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామర్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.<br>10.పదాల ఆధారంగా కథను రాయిస్తాను | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>పదాల ఆధారంగా కథను రాయండి.<br>శిబి చక్రవర్తి ఒకనాడు కొలువుతీరియుండగా ఒక పావురాన్ని డేగ తరుముకుంటూ అక్కడకు ప్రవేశించింది. శిబి చక్రవర్తిని కోరగా అభయం ఇచ్చాడు. పావురం బరువుకు సమానంగా తన మాంసాన్ని ఇస్తే పావురాన్ని వదిలేస్తానని డేగ చెప్పగా ఒక తక్కెడ తెప్పించి తన మాంసాన్ని ఎంత వేసినా తూగక పోవడం వలన తన శరీరం మొత్తం ఇవ్వడానికి సిద్ధపడగా అతని త్యాగ నిరతిని ప్రజలు మెచ్చుకున్నారు. అగ్ని,ఇంద్రుడు ప్రత్యక్షమై చక్రవర్తికి పుణ్యలోకంలోనికి ప్రవేశింపజేశారు. | 1.విజయవాడలో బంగారు వర్షం ఎందుకు కురిసిందో వివరంగా రాయండి.<br>2.ధర్మపరాయణులైన మాధవ వర్మ గురించి సొంతమాటల్లో రాయండి.<br>3.పదాల ఆధారంగా కథను రాయండి<br>శిబిచక్రవర్తి-కొలువు-పావురం-డేగ-ప్రవేశించడం-శరణు-అభయం-ఇవ్వడం-తక్కెడ-తేవడం-తూచడం-సరితూగకపోవడం-సిద్ధమవడం-త్యాగనిరతి-ప్రజలు-మెచ్చుకోవడం-అగ్ని-ఇంద్రుడు-ప్రత్యక్షమవడం-ప్రవేశించడం.<br>**ఇంటి పని:**<br>* చర్చించిన వ్యాస ప్రశ్నలను ఇంటివద్ద నోటు పుస్తకంలో రాసి పఠనం చేయండి.<br>* ధర్మనిర్ణయం లాంటి కథను సేకరించి రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 8 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్ధ్యాల సాధన – భాషాంశాలు**<br>1.పదాలకు అర్థాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సమానార్థక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3.వాక్యాలలో వ్యతిరేఖార్థక పదాలను గుర్తింపజేసి విడిగా రాయిస్తాను. .<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**అర్థాలు –సొంతవాక్యాలు**<br>1.శ్రీకృష్ణుని చేతుల్లో కంసుడు అసువులువదిలాడు. అసువులు = ప్రాణాలు<br>సామ్యానికి వైద్యం అందక అతడు ప్రాణాలు<br>**పర్యాయ పదాలు**<br>1 వాసు గుర్రం ఎక్కి ఊరు బయలుదేరాడు . ఆ అశ్వం వేగవంతమైనది.గంటలోపలే హాయం వల్ల ఊరు చేరాడు.<br>గుర్రం అశ్వం<br>**ప్రకృతి – వికృతి**<br>రథం – రదం<br>**వ్యతిరేఖపదాలు**<br>1.ఉదయించు x అస్తమించు | **ఇంటి పని:**<br>*పదాలకు అర్థాలు రాసి సొంతవాక్యాలు రాయండి.<br>1. ఘడియ మాత్రంలోనే సత్యా వంటపని ముగించింది.<br>...................................................<br>2.పర మతాన్ని గౌరవించడం ధర్మం.<br>......................................................<br>*కింది వాక్యాలలో పర్యాయపదాలు గుర్తించండి<br>1.సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు.ఆదిత్యుని రశ్మిసోకి ప్రకృతి నిదుర లేచింది.రవి తాపాన్ని భరించడం సాధ్యం కాదు.<br>1.......2.......3........<br>*కింది ప్రకృతి –వికృతి పదాలను జతపరచండి.<br>1. రథం (అ) ఆన ( )<br>2. కుమారుడు (ఆ ) రదం ( )<br>3. ఆజ్ఞ (ఇ) కొమరుడు ( )<br>కింది ఖాళీలను వ్యతిరేఖపదాలతో పూరించండి<br>1.న్యాయం2.అసామాన్యం3.అస్తమిస్తాడు4.దుఃఖం<br>సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు. పడమరన...... |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br><br>**సామార్థ్యాల సాధన . సమాస పరిచయం- ద్విగు సమాసం**<br><br>1.సమాసం గురించి పరిచయం చేస్తాను.<br>2.పదాలు విడదీసి పూర్వ,పర పదాలను గుర్తింపజేస్తాను..<br>3.సమాస నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా సమాస నియమాలను అవగాహనను కల్పిస్తాను..<br>5.ద్విగు సమాసాన్ని గురించి వివరిస్తాను<br>6. సమాసాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, మైండ్ మ్యాపింగ్<br><br>ద్విగు సమాసము<br><br>నాలుగు ముఖాలు=నాలుగు సంఖ్య గల ముఖాలు<br>నాలుగు ముఖాలు<br>సంఖ్యా వాచక పూర్వపదం ఉత్తరపదం నామవాచకం<br><br>*పూర్వపదం సంఖ్యను సూచిస్తూ , ఉత్తరపదం నామవాచకం ఉండే సమాసాన్ని ద్విగు సమాసం అంటారు..<br><br>మూడు కన్నులు=మూడు సంఖ్య గల కన్నులు<br><br>పంచపాండవులు=5 సంఖ్య గల పాండవులు<br><br>కొన్ని సంఖ్యా వాచకాలను తెల్పండి<br><br>ఉదా: ఒకటి, రెండు,మూడు మొ.వి.<br><br>*సంఖ్యా పదం పూర్వపదంగా ఉండే సమాసాలను 'ద్విగుసమాసం' అంటారు | **ఇంటి పని:**<br><br>*కింది వాక్యాలలో ద్విగు సమాస పదాలను గుర్తించి రాయండి.<br>1.వ్యాసుడు వేదాలను చతుర్వేదాలుగా విభజించాడు.<br>2.శంఖుస్థాపనలో నవధాన్యాలను వాడతారు.<br>3.ఇంద్రధనస్సులో సప్తవర్ణాలు ఉంటాయి. |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 13 వ<br>పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – భాషాంశాలు – ఆకార సంధి**<br>1.ఆకార సంధి గురించి మరలా ఒకసారి సింహావలోకనం గావిస్తాను.<br>2.పదాలు విడదీసి సంధులను గుర్తింపజేస్తాను..<br>3.సంధి నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా సంధి నియమాలను అవగాహనను కల్పిస్తాను..<br>5.సంధి జరగనప్పుడు జరిగే మార్పులను 'యడాగమసంధి' ద్వారా ఎలా సంధి పదాలను సాధించ వచ్చో ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | ఆకార సంధి<br>చిన్నప్పుడు = చిన్న + అప్పుడు<br>(పూర్వపద స్వరం) (పరపద స్వరం)<br>(న్+న్+ అ =న) (అ)<br>* పూర్వపదంలోని హ్రాస్వ ఆకారం నకు పరపదంలో అచ్చు పరమైతే అది అత్వసంధి.<br>**అత్తునకు సంధి బహుళం**<br> | **ఇంటి పని**<br>*కింది అత్వ సంధి పదాలను పూరించండి.<br>1. చిన్నప్పుడు=.............+.............<br>2.తిరగకేమి=...............+.............<br>3.రామయ్య=...............+.............<br>4.జరగకేమి=...............+.............<br>3.రామక్క=...............+.............<br>3.సీతమ్మ=...............+.............<br>*కింది సంధి పదాలను కలిపి రాయండి<br>1. రవ్వ+ అంత=.....................<br>2.చింత+ఆకు=......................<br>3.వెంక+అప్ప=........................<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 13 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్ధ్యాల సాధన – వ్యాకరణాంశాలు – సామాన్య-సంశ్లిష్ట - సంయుక్తవాక్యాలు**<br>*సామాన్య-సంశ్లిష్ట వాక్యాలను సింహావలోకనం చేస్తాను.<br>1.పదం,వాక్యాలు అంటే ఏమిటో తెల్పుతాను.<br>2.క్రియలు రకాలను తెలియజేస్తాను.<br>3.సమాపక,అసమాపక క్రియల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా వాక్య నియమాల పట్ల అవగాహనను కల్పిస్తాను..<br>5.రెండు సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా ఎలా మార్చవచ్చో ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6. వ్యాకరణాన్ని అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియొక్క అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.<br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 | నల్లబల్ల, మైండ్ మ్యాపింగ్<br>క్రియలు<br>సమాపక క్రియలు (పని పూర్తి అగునట్లు ) ఉదా; రాశాడు, వెళ్ళాడు<br>అసమాపక క్రియలు (పని అసంపూర్ణము) రాసి, వెళ్ళి<br>వాక్యాలు<br>సామాన్య సంశ్లిష్ట సంయుక్త<br>1. సామాన్య వాక్యం : అసమాపక క్రియలు లేకుండా ఒక సమాపక క్రియ తో ముగిసే వాక్యాన్ని సామాన్య వాక్యమంటారు.<br>ఉదా: సురేష్ గుడికి వెళ్ళాడు.<br>మేరీ పుస్తకం తీసింది.<br>చందు కలం పట్టుకున్నాడు<br>} సమాపక క్రియలు | 1. క్రియలు ఎన్ని రకాలు? అవి ఏవి?<br>2. సమాపక క్రియలు అంటే ఏమిటి?<br>3.అసమాపక క్రియలు అంటే ఏమిటి?<br>**ఇంటి పని:**<br>1. వాక్యాలు ఎన్ని రకాలు? అవి ఏవి?<br>2. సామాన్య వాక్యాలకు ఉదాహరణలు రాయండి.<br>3. సమాపక, అసమాపక క్రియలకు పట్టిక రాయండి.<br>4.కొన్ని సామాన్య,సంశ్లిష్ట వాక్యాలకు ఉదాహరణలు రాయండి. |

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 13 వ<br>పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్ధ్యాల సాధన – వ్యాకరణాంశాలు – సామాన్య-సంశ్లిష్ట వాక్యాలు-సంయుక్త వాక్యాలు**<br>1.సంయుక్త వాక్యాన్ని గురించి పరిచయం చేస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా వాక్య నియమాల పట్ల అవగాహనను కల్పిస్తాను..<br>5.రెండు వాక్యాలను సంయుక్త వాక్యంగా ఎలా మార్చవచ్చో ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6. వ్యాకరణాన్ని అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియొక్క అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, మైండ్ మ్యాపింగ్<br>వాక్యాలు<br>సామాన్య సంశ్లిష్ట సంయుక్త<br>2. సంశ్లిష్ట వాక్యం : ఒకటి కానీ అంతకంటే ఎక్కువ అసమాపక క్రియలు ఉండి ,చివరకు ఒక సమాపక క్రియతో ముగిసిన వాక్యాన్ని సంశ్లిష్ట వాక్యమంటారు.<br>ఉదా:<br>పద్మ నిద్ర లేచి, స్నానం చేసి ,బడికి వెళ్లింది.<br>అసమాపక క్రియ అసమాపక క్రియ సమాపక క్రియ<br>3.సంయుక్త వాక్యం: సమ ప్రాధాన్యం గల రెండు కానీ అంతకంటే ఎక్కువ వాక్యాలు కలిస్తే సంయుక్త వాక్యం ఏర్పడుతుంది. ఇందులో అన్నీ ప్రధాన వాక్యాలే ఉంటాయి. కాబట్టి,కానీ, మరియూ వంటి పదాలతో వాక్యాలను కలుపుతాము.<br>ఉదా: మధు బడికి వెళ్ళాడు , రహీమ్ బడికి వెళ్ళాడు, జాన్ బడికి వెళ్ళాడు.<br>మధు,రహీమ్,జాన్ బడికి వెళ్లారు.<br>ఉదా: సీత అక్క, గీత చెల్లెలు<br>సీత,గీత అక్కా చెల్లెళ్ళు | 1. ఈ క్రింది వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చండి.<br>నగీన్ స్టేషను కి వెళ్లింది.రైలు వెళ్లిపోయింది<br>జ) ..................................................<br>మాధవి పరుగెత్తిది. బస్సు అందలేదు.<br>జ) ..................................................<br>వర్షాలు వచ్చాయి. చెరువులు నిండలేదు.<br>జ) ..................................................<br>**ఇంటి పని:**<br>1. కొన్ని వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి ఉదాహరణలు రాయండి.<br>-prepared by N.పార్ధ సారథి. S.A (TEL) 9866647047 |

## 9వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 14 వ పీరియడ్ | ప్రాజెక్ట్ వర్క్ | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్ధ్యాల సాధన – ప్రాజెక్ట్ వర్క్**<br>1. ప్రాజెక్ట్ వర్క్ కోసం తరగతి జట్లను సిద్ధం చేస్తాను.<br>2.గత ప్రాజెక్ట్ వర్క్ లో గల లోపాలు మరలా పునరావృతం కాకుండా తగు సూచనలు చేస్తాను.<br>3.ప్రాజెక్ట్ అంశాలు కు సంబంధించినా విశ్లేషణ చేస్తాను.<br>4.వారి ప్రాంతంలోని దర్శనీయ స్థలాలపై అవగాహన కల్గిస్తాను.<br>5.ప్రాజెక్ట్ వర్క్ కి సంబంధించిన అంశాలు ఎక్కడెక్కడ లభిస్తాయో సూచిస్తాను.<br>6. గ్రంథాలయ పుస్తకాలు, ఇంటర్నెట్ URL లు తెలియజేస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9. జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల<br><br> | **ఇంటి పని:**<br>మీ ప్రాంతంలోని దర్శనీయ స్థలాలను గూర్చిన వివరాలు సేకరించి రాయండి .<br>( నాల్గవ మూల్యాంకనం)<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 |

## 10 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 15 వ పీరియడ్ | నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ప్రాజెక్ట్ వర్కు ను మూల్యాంకనం చేసి సూచనలను చేస్తాను.<br>**నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన**<br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం<br> |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

*** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.*

*** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.*

www.aksharachana.com